క్లుప్తంగా

బత్తివానిపాలెంలో తాగునీటి పథకానికి భూమిపూజ

కె.కోటపాడు : కింతాడ శివారు బత్తివానిపాలెం గ్రామంలో మంచినీటి పథకం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ ఆదివారం భూమిపూజను నిర్వహించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఈ మంచినీటి పథకం నిర్మాణం కోసం రూ.30 లక్షల నిధులు మంజూరైనట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లా కన్నమ్మ, ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, బత్తి రమణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బళ్ల పోటీలు



పోటీల్లో పరుగులు తీస్తున్న ఎడ్లబళ్లు

మాకవరపాలెం : ఎడ్లబళ్లపోటీలు రసవత్తరంగా సాగాయి. శ్రీరామనవమి నేపథ్యంలో మండలంలోని గిడుతూరులో ఆదివారం సాయంత్రం ఎడ్లబళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 14 జతల ఎడ్లు పాల్గొన్నాయి. సుమారు మూడు గంటల పాటు సాగిన పోటీలు ఎంతో రసవత్తరంగా సాగాయి. పోటీలను అధిక సంఖ్యలో జనం తిలకించారు. పోటీల్లో విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందించారు.

విఘ్నేశ్వర స్వామి ఆలయానికి విరాళం



కె.జె.పురంలో ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న గునుపూడి నాగేశ్వరరావు

మాడుగుల రూరల్ : కె.జె.పురం హౌసింగ్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న విఘ్నేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి దాత భూరి విరాళం ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన విశాఖ నగరపాలక సంస్థ జోన్ –5 నరసింహనగర్ 02 వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శి గునుపూడి నాగేశ్వరరావు ఒక నెల జీతం రూ. 39,011 (ముప్పై తొమ్మిది వేల పదకొండు రూపాయలు) విరాళం ఆలయ కమిటీ వారికి అందించారు. గ్రామ తూర్పు దిశగా వున్న కాలనీలో గత కొంత కాలంగా ఆలయం శంకుస్థాపన చేసి అసంపూర్తిగా నిల్చిపోయింది. ఈ ఆలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన రాపేట జోగినాయుడు రూ.5వేలు విరాళం అందజేశారని కమిటీ సభ్యులు తెలిపారు. యల్లపు రాము, కాళ్ల జగపతి, కాళ్ల బలరామ్, భీశెట్టి రామారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అపార్టుమెంట్లకు సీసీ కెమెరాలు తప్పనిసరి



సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నోటీస్ అందజేస్తున్న కానిస్టేబుల్

అనకాపల్లి టౌన్: పట్టణంలో అపార్ట్‌మెంట్స్, షాపింగ్ మాల్స్‌కు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పట్టణ ఎస్ఐ అల్లు వెంకటేశ్వరావు సూచించారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఏపీ ప్రజా భద్రత చట్టం ప్రకారం సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఆదివారం తమ సిబ్బందితో పలువురి అపార్ట్‌మెంట్ యజమానులకు నోటీసులు అందజేశామని ఎస్ఐ తెలిపారు.

వేడుకగా ఊంజల్ సేవ

కశింకోట: స్థానిక గవరపేటలో ఊయల సేవ, పుష్పాంజలి, పవళింపు సేవ ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని కల్యాణోత్సవ సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక ధర్మకర్త భీశెట్టి దుర్గా నాగేశ్వరరావు, అర్చకుడు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఉచిత పాలిసెట్ శిక్షణకు ఆదరణ

ఎస్.రాయవరం: పెదగుమ్ములూరు ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన ఉచిత పాలిసెట్ శిక్షణకు ఆదివారం 79 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక్కడ పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ చాలా ప్రయోజనకరంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దాతలు స్టడీ మెటీరియల్ సమకూర్చేందుకు ముందుకు వస్తున్నారని మండల కార్యదర్శి శ్రీనివాసరావు చెప్పారు. ఈ శిక్షణ కేంద్రానికి ఎస్.రాయవరం మండలం ఎస్.రాయవరం, కొరుప్రోలు, పెదఉప్పలం, తిమ్మాపురం, చినగుమ్ములూరు, పెనుగొల్లు, యలమంచిలి మండలం బయ్యవరం, కొక్కిరాపల్లి, కోటవురట్ల మండలం పందూరు, రామచంద్రపురం, నక్కపల్లి మండలం గొడిచర్ల, తీనార్ల, దొండవాక, నక్కపల్లి, డీఎల్‌పురం గ్రామాల నుంచి విద్యార్థులు వస్తున్నారన్నారు. 45 రోజులు పాటు కోచింగ్ ఇచ్చేందుకు 9 మందిని ఉపాధ్యాయులను నియమించామన్నారు.



రావికమతం : దొండపూడి రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు



నాతవరం : రామాలయంలో సీతారాములు కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు



కె.జె.పురంలో రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



దేవరాపల్లి : ఎం.అలమండలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తజనం

కమనీయం.. రమణీయం.. రాములోరి కల్యాణం

- వాడవాడలా సీతారాముల పెళ్లి సందడి
- ఘనంగా అన్న సమారాధనలు
- కోలాటాలు, భజనలతో స్వామివారి ఊరేగింపులు

చోడవరం : శ్రీరామనవమి వేడుకలు వాడవాడలా ఎంతో సందడిగా ఆదివారం జరిగింది. రాములోరి పెళ్లి సందడిలో జనమంతా తేలియాడారు. పెళ్లి పందిళ్లు, పచ్చతోరణాలు, మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్చరణలతో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. చోడవరం ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు సతీసమేతంగా పాల్గొని స్వామివారికి కల్యాణం జరిపించారు. పట్టువస్త్రాలు, తలంబ్రాలు స్వామివారికి సమర్పించారు. వ్యాపార వీధిలో అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో స్వామివారి కల్యాణం చేశారు. స్వయంభూ గౌరీశ్వరాలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి ఆలయం, ఆర్టీసీ కాంప్లెక్స్, ఆంజనేయస్వామి ఆలయాల్లోనూ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శీమునాపల్లిలో సర్పంచ్ కురుకూటి భోగేష్ దంపతులు, గంధవరంలో పల్లా నర్సింగరావు, వెంకన్నపాలెంలో సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ మొల్లి సోమునాయుడు దంపతులు, గోవాడలో ఏడువాక సత్యారావు, లక్కవరంలో శీరంరెడ్డి వెంకటరమణ, మైచర్లపాలెంలో సర్పంచ్ బూరె మాణిక్యం, ఖండిపల్లిలో సర్పంచ్ శానాపతి రాజశేఖర్, గజపతినగరంలో మళ్ల శ్రీనువాసరావు, బెన్నవోలులో మూడెడ్ల శంకరరావు, గాంధీగ్రామంలో గాడి అప్పారావు, దుడ్డుపాలెంలో కూర్మదాసు మాలిబాబు, దామునాపల్లిలో బలిరెడ్డి నాగేష్, గౌరీపట్నంలో కోన చంద్రరావు, రామజోగిపాలెంలో పోతల ప్రసాద్ దంపతులు స్వామివారికి కల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పానకం, స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. అన్న సమారాధనలు జరిపారు.

రావికమతం: మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఆలయాలకు వెళ్లి సీతారాముల కల్యాణమహోత్సవాల్లో సందడిగా పాల్గొన్నారు. ఆలయప్రాంగణంలో అన్న సమారాధనలు జరిపారు.

బుచ్చెయ్యపేట : మండలంలో బుచ్చెయ్యపేట, వడ్డాది, విజయరామరాజుపేట తదితర గ్రామాల్లో ఘనంగా సీతారాములు కల్యాణోత్సవాలు, అన్న సమారాధనలు వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నర్సీపట్నం : ప్రత్యేక అలంకరణలో శ్రీసీతారామ, లక్ష్మణులు

రోలుగుంట : స్థానిక పాత రామమందిరం వద్ద వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాములు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అన్నప్రసాదం స్వీకరించారు.

మాడుగుల/మాడుగుల రూరల్: : మండలం లోమ జంపెన, వీరనారాయణం, జేడీపేట, కింతలి, గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగింది. స్థానిక సీతారామ స్వామి గవర వీధిలో వెలసిన రాములవారి గుడిలో సీతారాముల కల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సత్యవరంలో గ్రామంలో సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలు మహిళా కోలాటాలు, నేల వేషాలు నడుమ ఊరేగించారు.

కె.జె.పురం గ్రామంలో జరిగిన కల్యాణోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అన్నసమారాధనకు గ్రామానికి చెందిన పాలకుర్తి మోహన్‌రావు 480 కిలోల బియ్యం వితరణగా అందజేశారు. వీరవల్లి అగ్రహారంలో సీతారాములు వారి కల్యాణోత్సవానికి ఆంజనేయస్వామి భక్తులు వీరాంజనేయ స్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా సారె తీసుకొని హాజరయ్యారు. కింతలి రామాలయంలోనూ సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది.



కె.కోటపాడు : చిరికివానిపాలెంలో సీతమ్మకు 31 రకాలైన పిండివంటలతో సారెను సమర్పించిన గ్రామస్తులు

నాతవరం : మండల వ్యాప్తంగా ఉన్న రామాలయాల్లో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవాలు జరిగాయి. పానకాలు తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. సీతారాములు కల్యాణం అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో సాయంత్రం సీతారాములు ఉత్సవ విగ్రహాలు పుర వీధుల్లో ఊరేగించారు. రామాలయాల వద్ద భజనలు, మహిళల కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కె.కోటపాడు : శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవాల్లో పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణం జరిపించారు. చిరికివానిపాలెంలో సీతారాముల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతమ్మకు 31 రకాలైన పిండివంటలతో పాటు పసుపు, కుంకుమను సారెగా సమర్పించారు. రొంగలినాయుడుపాలెంలో సర్పంచ్ పైల పైడితల్లమ్మ, గుల్లేపల్లిలో సర్పంచ్ బండారు దేముళ్లు, చిరికివానిపాలెంలో ఉప సర్పంచ్ చిరికి గోవింద, రొంగలి దేముడుబాబు, మంగ దంపతులు స్వామివారి కల్యాణం జరిపించారు. ఆయా ఆలయాల ప్రాంగణాల వద్ద భారీ అన్న సమారాధనలు జరిగాయి.

మాకవరపాలెం : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఘనంగా ఊరేగించారు. అనంతరం నిర్వహించిన రాములవారి కళ్యాణాన్ని అంతా కనులారా వీక్షించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు అలరించాయి. మధ్యాహ్నం అన్న సమారాధనల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణోత్సవంలో స్పీకర్ దంపతులు

నర్సీపట్నం : వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అతిపురాతన కోమటి వీధి రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మామిడి తోరణాలు, విశేష పుష్పాలంకరణలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ కళ్యాణ వేడుక జరిగింది. భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. వెలమ వీధి రామాలయంలోని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, మంగళసూత్రాలు సమర్పించారు. గచ్చపు వీధి రామాలయంలో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో స్పీకర్ సతీమణి, ఆ వార్డు కౌన్సిలర్ పద్మావతి పాల్గొన్నారు. స్వామి ప్రసాదంలో అందించే బూరెలను ఆమె స్వయంగా తయారు చేశారు.



వీరవల్లి అగ్రహారంలో కల్యాణాన్నికి సారె ఊరేగింపుగా రామాలయంనకు తీసుకొస్తున్న భక్తులు

శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ డిప్యూటీ సీఎం దంపతులు

దేవరాపల్లి : మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తారువలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు దంపతులు పాల్గొని సీతారాముల వారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నసమారాధనలో ఆయన పాల్గొని వడ్డన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. కె.కోటపాడు జెడ్పీటీసీ, జెడ్పీ స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లె అనురాధ తారువ అనసమారాధనలో పాల్గొన్నారు. ఎం. అలమండ, దేవరాపల్లి, కాశీపురం, నాగయ్యపేట, కొత్తపెంట తదితర గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చీడికాడ : శ్రీరామ నవమి సందర్భంగా ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి రామనామ స్మరణతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సీతారాముల కల్యాణంతో పాటు రామాలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.



వీరవల్లి అగ్రహారం రామాలయంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ఎ.కోడూరులో సీతారాముల కల్యాణంలో పాల్గొన్నే కోటి, తదితరులు.



రోలుగుంటలో రాముల వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



బుచ్చెయ్యపేటలో శ్రీరామ నవమి వేడుకలను వీక్షిస్తున్న భక్తులు



అర్జునగిరిలో అన్న సంతర్పణ

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



రావికమతం : టి.అర్జాపురంలో ఆవిర్భావ దినోత్సవంలో బీజేపీ శ్రేణులు

రావికమతం : మండల బీజేపీ అధ్యక్షుడు గుటాల చిన్న ఆధ్వర్యంలో టి.అర్జాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేవలం రెండు ఎంపీ సీట్లు మాత్రమే గెలిచిన పార్టీ బీజేపీ అగ్ర నేతలు అద్వానీ, వాజ్‌పేయి, ప్రధాన మోదీ తదితర నేతల కృషితో అనతికాలంలోనే దేశంలో బలమైన పార్టీగా ఎదిగి, నేడు అశేష ప్రజల మన్ననలు పొంది హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసుకుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మడగల ఫాల్గుణ, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : మేజర్ పంచాయితీ వడ్డాదిలో మెయిన్ రోడ్డు ఆర్చ్ వద్ద బీజేపీ నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు. ప్రధాని మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ అందేలా చేస్తామని బీజేపీ నాయకులు రామరాజు,దొండా నానాజీ,దూది రాజేష్, సీతా వెంకటరమణ తదితరులు అన్నారు.

నాతవరం: మండల కేంద్రంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి ఆదివారం పార్టీ జెండాను ఎగుర వేసి స్వీట్లు పంచారు, పార్టీ జిల్లా నాయకులు గవిరెడ్డి త్రినాథ్, గొంప సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట : మండలం బుచ్చింపేట గ్రామంలో ఆదివారం భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కర్రి తమ్మునాయుడు నిర్వహించారు. పార్టీ నేతలు గూటాల చిన్న, దంట్ల సత్యనారాయణ, పచ్చిగోళ్ల ఈశ్వర్రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కె.కోటపాడు : దేశంలో పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని కె.కోటపాడు మండల బీజేపీ అధ్యక్షురాలు పైల అమ్మాజి అన్నారు. చౌడువాడలో విశాఖడెయిరీ డైరక్టర్ సుందరపు గంగాధర్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐయితంపూడిలో తాగునీటి బోరు ప్రారంభం

బుచ్చెయ్యపేట : ఐయితంపూడి గ్రామంలో మరిడితల్లి గుడి వద్ద తాగునీటి సమస్య తీరింది. గ్రామస్తులు గ్రామ శివారులో కొత్తగా మరిడితల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడడంతో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు జెడ్పీటీసీ దొండా రాంబాబు దృష్టికి నీటి సమస్యను తీసుకెళ్లారు. జెడ్పీటీసీ నిధుల నుంచి మంచినీటి బోరుతో పాటు పైపులు, మోటారు బిగించి తాగునీరు ఏర్పాటు చేశారు. ఆదివారం తాగునీటిని జెడ్పీటీసీ రాంబాబు గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ గొంప్పా చినబాబు, సర్పంచ్‌లు పెద్దాడ నాయుడు, పెదిరెడ్ల మాణిక్యం, గోపిశెట్టి శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు ముచ్చకర్ల వెంకటరావు, ముచ్చకర్ల శివ, ఐయితరెడ్డి శ్రీను, నాగేష్, రమేష్ పాల్గొన్నారు.



ఐయితంపూడిలో తాగునీటి బోరును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

సంపద కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

మాడుగుల: మండలంలో సత్యవరం గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రాలు వినియోగంపై ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ షతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా అందజేయాలన్నారు చెత్త నుంచి సంపద కేంద్రాలు వినియోగం ప్రజలకు వివరించారు. ఇంటింటికీ ప్రతి రోజు చెత్త బండి వస్తుందా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి, ఉపసర్పంచ్ పెంటయ్య, పంచాయితీ కార్యదర్శి విశాలక్ష్మి, ఆశా అంగన్‌వాడీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రబీలో నష్టాల సాగు

- మండలంలో 200 ఎకరాల్లో వేరుశనగ
- పెట్టుబడి ఖర్చులూ రాని వైనం
- నిరాశలో సాగు రైతులు

కె.కోటపాడు : రబీ సాగులో మెట్ట ప్రాంత గ్రామాల్లో రైతులు విస్తారంగా పండించిన వేరుశనగ దిగుబడి అంతంతమాత్రంగానే ఉంది. ఈ ఏడాది వేరుశనగ సాగు ప్రారంభం నుంచి వర్షాలు పెద్దగా లేక పోవడం పంట దిగుబడిపై ప్రభావం చూపిందని సాగు రైతులు పేర్కొంటున్నారు. పంటకు ఎకరా పొలంలో పెట్టుబడులకు గాను దుక్కులు, విత్తనాలు, ఎరువులు, సస్యరక్షణ చర్యలతో పాటు ప్రతి పదిహేను రోజులకు ఒకమారు నీటి తడులను అందుబాటులో ఉన్న వ్యవసాయ బావుల నుంచి అందించేందుకు డీజిల్ ఖర్చులతో సుమారు రూ.30వేల వరకు ఖర్చయిందని రైతులు తెలుపుతున్నారు. పంటకు మార్కెట్‌లో మంచి మద్దతు ధర ఉండడం వల్ల దిగుబడి బాగుంటే మంచి లాభాలు పొందగలమని ఆశపడ్డ రైతులు తీరా ప్రస్తుతం భూ అంతరంలో అంతంత మాత్రంగానే వృద్ధి చెందిన కాయలతో పాటు చెట్లకు కాపు తక్కువగా ఉండడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. పెట్టుబడికి, దిగుబడి ద్వారా వచ్చిన ఆదాయానికి ఏమాత్రం పొంతన లేదని ఆవేదన చెందుతున్నారు. వర్షాలు సకాలంలో కురవక భూఅంతరంలో వేరుశనగ కాయలు చిన్నవిగా ఉన్నాయని, ఇటువంటి పంటను అమ్మకానికి మార్కెట్‌కు తీసుకువెళ్లినా కొనుగోలుదారులు మొగ్గు చూపక పోవడంతో పాటు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందంటున్నారు. మూడు నెలల వేసవికాలంలో పంటను వ్యవసాయాధికారుల సూచనలను పాటించి సాగు చేపట్టినా వర్షాలు లేక సాగు నష్టాలను మిగిల్చిందని చెబుతున్నారు. ప్రస్తుతం పంటను భూమి అంతరం నుండి తీసే సందర్భంలో తగిన తేమ లేకపోవడం వల్ల చెట్లకు కాసిన కాయలు పూర్తిగా రావడం లేక భూమిలో తెగిపడి దిగుబడి నష్టపోతున్నట్టు తెలిపారు. ఈ ఏడాది మండలంలో గుల్లేపల్లి, గరుగుబిల్లి, గొండుపాలెం, వారాడ, ఆర్.వై.అగ్రహారం, చిరికివానిపాలెం, యడ్లవానిపాలెం, కొరువాడ గ్రామాల్లో 200 ఎకరాల వేరుశనగ సాగు చేశారు.



వేరుశనగ కాయలను చెట్ల నుండి వేరు చేస్తున్న రైతులు

కూలి పనులే మేలు..



వేరుశనగ పంట సాగు వల్ల ఈ ఏడాది నష్టపోయే పరిస్థితి ఉంది. మూడు నెలల పాటు పంట సాగు చేశాం. తీరా దిగుబడి చూస్తే పంటకు పెట్టిన పెట్టుబడి నగదుకు కూడా సరిపోదు. ఈ పంటల సాగు కన్నా కూలి పనులకు వెళ్లడం మేలుగా కనిపిస్తోంది.

– ఈపు గుర్రమ్మ, మహిళా రైతు, గుల్లేపల్లి

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీరామచంద్రమూర్తి

అనకాపల్లి టౌన్: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక జార్జ్ క్లబ్ ఆవరణలో శరగడం మహాలక్ష్మి 66వ జయంతి సందర్భంగా మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఆదివారంతో ముగిశాయి. రామచంద్ర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్, లాంగ్ టెన్నీస్, టేబుల్ టెన్నీస్, క్యారమ్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శరగడం శ్రీరామచంద్రమూర్తి, దాడి ఈశ్వరరావు, జార్జ్ క్లబ్ అధ్యక్షుడు బీఎంఎస్‌కే జోగినాయడు, క్లబ్ మెంబర్స్ ఆడారి హరిప్రభాకర్, బీశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.